రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

ఆమనగల్లు, మార్చి 21, ప్రభాతవార్త:

వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ధ్యేయంగా ఆదివాసీలు కృషిచేయాలని రాష్ట్ర ఆదివాసీసంఘం కాంగ్రెస్‌నాయకుడు కృష్ణానాయక్ అన్నారు. ఆదివాసీల సంక్షేమాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్య మని ప్రతి ఆదివాసీ కాంగ్రెసుకు అండగానిలబడాలని ఆయనకోరారు. రంగారెడ్డిజిల్లా ఆదివాసీ కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యంలో అనంతగిరిలోని హరిత రిసార్టులో జరిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనంలో ఆమగనల్లు నుండి కృష్ణానాయక్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గత కొన్నిరోజులుగా ఆదివాసీలకు ప్రత్యేక శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణపొందిన కృష్ణానాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో 5,6షెడ్యూలు ప్రత్యేకంగా గిరిజనులకు, ఆది వాసీలకు కేటాయించడం ద్వారా కాంగ్రెస్‌పార్టీ గిరిజనులు, ఆదివాసీలకు రాజ్యాంగహక్కులను కట్టబెట్టిందన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారపల్లి నుండి కొర్రెముల చౌరస్తా వరకు శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వజ్రేశ్‌యాదవ్‌తో పాటు బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్‌గౌడ్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.గణేశ్‌యాదవ్, ఎస్సీ సెల్ మహిళ అధ్యక్షురాలు ఏర్ర మాధవి, నాయకులు ఏర్ర రాజు, సహదేవ్‌గౌడ్ పాల్గొన్నారు.

కొడంగల్ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను సిఎంకు అందజేస్తున్న ఆలయధర్మకర్తలు

కొడంగల్, మార్చి 21, ప్రభాతవార్త:

పేదల పెన్నిధిగా పేరుగాంచిన, రెండవతిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి 45వవార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా సిఎం రేవంత్‌రెడ్డికి ఆలయధర్మకర్తలు నందారం శ్రీనివాస్,రత్నం,నందారం ప్రశాంత్‌లు ఆహ్వానపత్రిక అందజేశారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఆయననుకలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. స్వామివారి వస్త్రం,తీర్థప్రసాదాలను సిఎంకు దేవాలయ ధర్మకర్తలు అందజేశారు.ఈ నెల 24నుంచి అంగరంగవైభవంగా కొనసాగనున్న బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. అనంతరం సిఎం సోదరుడు,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డిని కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు.

అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నం.. అరెస్టు

పోలీస్‌స్టేషన్‌లో ముదిరాజ్ సంఘం నాయకులు

షాద్‌నగర్, మార్చి 21, ప్రభాతవార్త:

మత్స్యకారులసంక్షేమం కోసం నిధులకేటాయింపు లేకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల రాష్ట్రకమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పలువురు ముదిరాజ్‌సంఘం నాయకులను షాద్‌నగర్ పోలీసులు ముందస్తు అరెస్టుచేశారు. షాద్‌నగర్‌తాలుకా ముదిరాజ్‌సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేష్‌మాట్లాడుతూ మత్స్యకారులసంక్షేమం కోసం ప్రభుత్వం నిధులుకేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. గత ఏడాది కేటాయించిన నిధులలో 50శాతం నిధులుమాత్రమే ఖర్చుచేశారని, మత్స్యకారులను ఈప్రభుత్వం పూర్తిగావిస్మరిస్తోందని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏ లోకి చేర్చాలని డిమాండ్‌చేశారు. చేపలవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులను ప్రభుత్వంవిస్మరిస్తే రాబోవురోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అరెస్టు అయిన ముదిరాజ్‌సంఘం నాయకులకు ముదిరాజ్‌సంఘం రాష్ట్రనాయకుడు అందె బాబయ్య మద్దతు ప్రకటించారు. ఈకార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు కానుగు అనంతయ్య, నాయకులు అందె పైలయ్య, అశోక్, గడ్డమీది రమేష్, కొండె యాదయ్య, పిట్టల అంజయ్య, కానుగు జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్సు ఆకస్మిక దాడులు

ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమపై ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్సు అధికారుల ఆకస్మిక దాడులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పలుచోట్ల పసుపు,కారం,మసాలాలు తయారీకేంద్రాలపై రాష్ట్ర ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్సు అధికారులబృందం దాడులు నిర్వహించింది. శుక్రవారం మేడ్చల్‌జిల్లాలోని కిష్టాపూర్,శామీర్‌పేటప్రాంతాల్లోగల పసుపు,కారం,మసాలా తయారీకేంద్రాలపై వారుఆకస్మికంగా దాడులు నిర్వహించారు. హైదరాబాద్ ఫుడ్‌ప్రోడక్ట్స్ (సూర్యమసాలా, స్పైసెస్) పరిశ్రమ ఐడిఏలో తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో ఆహారపరిరక్షణలోఉల్లంఘనలు గుర్తించబడినట్లుతెలిపారు. అవకతవకలు, వ్యత్యాసాలు చూస్తే పరిశుభ్రత, పారిశుధ్యలోపం మసాలాపొడుల ఉత్పత్తి నిల్వ విభాగాలలో తగినపరిశుభ్రత పాటించలేదన్నారు. లేబుల్‌లోపాలు, ఊడిపోయినగోడలు, దుమ్ము ధూళితో మురికిగా పాడై ఉండటం, అపరిశుభ్రత, పరిసరాలు కలుషిత వాతావరణం లోపాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. కిష్టాపూర్, శామీర్‌పేటలో సర్వేనెంబరు 819లో హైదరాబాద్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సూర్యమసాలా అండ్ స్పైసెస్)లోనూ ఆకస్మికదాడులు నిర్వహించారు. రాష్ట్ర ఫుడ్‌సేఫ్టీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశాలమేరకు రాష్ట్ర టాస్క్‌ఫోర్సు టీమ్ హెడ్ జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు ఇన్స్‌పెక్టర్స్ పి.రోహిత్, ఎస్.శ్రీషిక, పి.స్వాతి, ఎన్.జగన్నాథ్‌లతో కూడిన బృందం తనిఖీలు నిర్వహించింది. వ్యాపారులు నిబంధనలుపాటిస్తూ వ్యాపారాలు బాధ్యతతో నడపాలని ఫుడ్ కంట్రోలర్‌తోపాటు పలువురు స్పష్టంచేశారు. నిబంధనలు పాటించకుంటే అవసరమైతే సీజ్‌చేస్తామని, క్రిమినల్‌కేసులు నమోదుచేస్తామని ఆమె హెచ్చరించారు.

పోక్సో బాధితులకు అండగా భరోసాకేంద్రం

-మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి



వర్చువల్ ఎవిడెన్స్ ఫెసిలిటీ సేవల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి

మేడ్చల్, మార్చి 21, ప్రభాతవార్త:

అత్యాచారం, పోక్సో బాధితులకు భరోసాకేంద్రం అన్నివిధాలా అండగానిలుస్తుందని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని భరోసాకేంద్రంలో వర్చువల్ ఎవిడెన్స్ ఫెసిలిటీ సేవలను సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజనతోకలిసి మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డిసిపి మాట్లాడుతూ బాధితులు తమ వాంగ్మూలాన్ని స్వేచ్ఛగా చెప్పుకునేందుకు భరోసాసెంటర్‌లో బాధితుల వీడియో రికార్డింగ్ ఫెసిలిటీసేవలను ప్రారంభించామని తెలిపారు. దీంతో పోక్సోబాధితులు నేరుగా కోర్టుకువెళ్లకుండా వారికేసు విచారణలో రికార్డింగ్‌వివరాలు అందజేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగామెడికల్ రిపోర్టుకూడా ఇక్కడే సేకరించబడుతుందని అన్నారు. పోక్సోబాధితులకు భరోసా అండగా నిలుస్తుందని, మేడ్చల్, బాలానగర్ జోన్ పరిధి బాధితులకు మేడ్చల్ భరోసాసెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎసిపిలు శ్రీనివాస్‌రెడ్డి, రాములునాయక్, డిఐ సుధీర్, ఎస్ఐలు అనిల్, మన్మద్‌రావు, అశోక్, భరోసాకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్

- తొలిరోజు 60మంది గైర్హాజరు
- ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు
- సెంటర్లు పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ
- పలుచోట్ల మాస్ కాపీయింగ్ ?

వికారాబాద్‌లో పరీక్షాకేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

- ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు
- మేడ్చల్ జిల్లాలో 230 పరీక్షాకేంద్రాలు
- పరీక్షా కేంద్రాల ఆకస్మిక సందర్శన
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

పరీక్షా కేంద్రాలను సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:

పదవతరగతిపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి.జిల్లాలో శుక్రవారం తొలిరోజు 60మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఏర్పాటుచేసిన 69 సెంటర్లలో 12,892 మంది విద్యార్థులు హాజరుకావాల్సిఉన్నా 12,832మంది పరీక్షలురాశారు. వికారాబాద్‌లోని పలు పరీక్షాకేంద్రాలను కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి పర్యవేక్షించారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వ హించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు సెంటర్ల వద్ద వసతులు కల్పించాలని సూచించారు. మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్‌సరఫరా, వైద్య సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.మరోవైపు ఎస్పీ నారాయణరెడ్డికూడా పలుపరీక్షాకేంద్రాలను సందర్శించారు. గట్టిబందోబస్తు నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరగాలని సూచించారు. పరీక్షాకేంద్రాల పరిసరాలలో అనవసరంగా, అనుమానాస్పదంగా తిరిగేవారిపై నిఘాపెట్టాలన్నారు. సెంటర్లవద్ద ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు ఉల్లాసంగా, స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పరీక్షల నియమనిబంధనలు అందరూ పాటించాలనిసూచించారు.విద్యార్థులు,తల్లిదండ్రులు పోలీసుసేవలకోసం 100డయల్‌ను సంప్రతించాలని తెలిపారు. ఇలా ఉండగా పలుకేంద్రాలలో స్వల్పంగా మాస్‌కాపీయింగ్‌జరిగినట్లుసమాచారం. ఉత్తీర్ణతాశాతంకోసమే కొంతమంది టీచర్లు యత్నిస్తున్నట్లు తెలిసింది.

మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:

జిల్లాలో పదవతరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభంకావటంతో మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతమ్ పదవతరగతి పరీక్షాకేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పరీక్షాకేంద్రాలలో ఏర్పాట్లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మేడ్చల్‌జిల్లాలో ఏర్పాటుచేసిన 230 పరీక్షాకేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా తొలిరోజు జరిగాయి. జిల్లాకలెక్టర్ గౌతమ్, మేడ్చల్ డిఇఓ విజయకుమారి వేరువేరుగా పరీక్షాకేంద్రాలను సందర్శించి పరిశీలించారు. జిల్లాలో మొత్తంపదవ తరగతి పరీక్షలకు 47,329రెగ్యులర్ విద్యార్థులు, 140మంది ప్రైవేట్‌విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా వీరిలో రెగ్యులర్‌విద్యార్థులు 47,195 మంది, 113మంది ప్రైవేట్‌విద్యార్థులు హాజరైనట్లు డిఇఓపేర్కొన్నారు.134మంది రెగ్యులర్‌విద్యార్థులు, 27మంది ప్రైవేట్‌విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా 99.72శాతం విద్యార్థులు పరీక్షలురాశారని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు.

సలహాలు, సూచనలను భారత ఎన్నికల కమిషన్‌కు పంపిస్తాం

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్ పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:

రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలను భారత ఎన్నికల కమిషన్‌కు పంపిస్తామని మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఎన్నికలసమయంలోనే కాకుండా మిగతాసమయాల్లోనూ క్రమంతప్పకుండా పార్టీలప్రతినిధుల సలహాలను,సూచనలను తీసుకుని భారత ఎన్నికల కమిషన్‌కు పంపిస్తామని ఆయన స్పష్టంచేశారు. శుక్రవారం మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లోని విసిహాల్‌లో ఏర్పాటుచేసిన ఆల్‌పార్టీ ప్రతినిధుల సమావేశాన్ని జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా పెరుగుతున్నందున ఓటర్లుకూడా పెరుగుతారని దానికనుగుణంగా బూత్ లెవల్ ఏజెన్సీలనునియమించాలని పార్టీప్రతినిధులకు సూచించారు.సరళీకృత ఓటరుజాబితాలను అవసరమైనమేరకుఎప్పటికపుడు మార్పులుచేర్పులు చేస్తూ ఆమార్పుల వివరాలను బిఎల్‌ఓలు ఓటర్లకు తెలియజేయాలని అన్నారు. సాధారణ అభ్యర్థనలు ఏమైనాఉంటే కమిషన్‌దృష్టికి తీసుకవెళ్లటంజరుగుతుందన్నారు. బూత్‌లను షిఫ్ట్‌చేయటం కష్టమని, అవసరమైనమేరకు కొత్తపోలింగ్‌బూత్‌లను కూడా ఏర్పాటుచేస్తామని కలెక్టర్ వివరించారు. ఒకేకుటుంబసభ్యులు వేరువేరు బూత్‌లలో ఓటరునమోదు ఉన్నట్లైతే వారు ఫామ్8లో బూత్ మార్పునకు అప్లైచేసుకోవచ్చన్నారు. పార్టీప్రతినిధులు సూచనల మేరకు తండాలలో పరిశీలించి అవసరమైనచోట కొత్తబూత్‌లను ఏర్పాటుచేస్తామని కలెక్టర్ తెలిపారు. వీటిని చేయటానికి పార్టీప్రతినిధులు పూర్తిసహకారం అందించాలని పార్టీప్రతినిధులను జిల్లాఎన్నికలఅధికారి కోరారు. ఏమైనాసందేహాలు ఉంటే సమస్యలున్నా తమదృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు. సమావేశంలో జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, వివిధరాజకీయపార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్యంపట్ల అవగాహన అవసరం

-మేడ్చల్‌జిల్లా అదనపుకలెక్టర్ రాధికగుప్తా

కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఎండలతో పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:

రోజురోజుకు పెరుగుతున్న ఎండలతో ఆరోగ్యంపట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాకలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో వేడి-ఆరోగ్యంపై టాస్క్‌ఫోర్సు సమావేశంజరిగింది.దీనిలోపాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండటానికి జాగ్రత్తలకోసం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో తీవ్ర ఉష్ణోగ్రతలు ప్రభావం, వాటి వల్లజరిగే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొనేవిధానాలపై దృష్టిపెట్టినట్లు తెలిపారు. దీనిలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఎండలతో ప్రజలు ఆరోగ్యసమస్యలు ఎదుర్కొనకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలుచర్యలపట్ల చర్చించారు. రెవెన్యూ,వ్యవసాయం,నీరు,శానిటేషన్, కృత్రిమ పోషణ, గ్రామీణాభివృద్ధి, విద్య, ఐసిడిఎస్, వాతావరణం, సంక్షేమం, కాలుష్యనియంత్రణబోర్డు ఆయాశాఖల అధికారులకు జిల్లా అదనపుకలెక్టర్ రాధికాగుప్తా సలహాలు, సూచనలుచేశారు. సమావేశంలో నోడల్‌అధికారి,జిల్లాప్రోగ్రామ్ల అధికారులు డాక్టర్ మల్లీశ్వరి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు డాక్టర్ సత్యవతి, డాక్టర్ శోభారాణి, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ కౌశిక్, మున్సిపల్ కమిషనర్లు, ఇతరశాఖల అధికారులు, పాల్గొన్నారు.

గడువులోపు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకి 25శాతం రాయితీ

-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఇతర అధికారులు

వికారాబాద్,మార్చి 21, ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ జిల్లాకలెక్టర్‌లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఆమోదించే వాటికి మార్చి 31వరకు క్రమబద్ధీకరణ 100 శాతం పూర్తిచేయాలనీ, చెల్లించాల్సిన రుసుములో 25శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. అర్బన్, రూరల్, గ్రామపంచాయతీలలో లేఅవుట్ రెగ్యులరైజేషన్ 25శాతం స్కీంపై అవగాహన కలిపించుకొని, తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. జిల్లా అదనపుకలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ 36,995 అప్లికేషన్లు వచ్చాయని,1130 ఫ్రీపెయిడ్‌చేశారని,మిగతావాటిని ఈ నెల31వరకుపూర్తిచేస్తామన్నారు.కాన్ఫరెన్స్‌లోపంచాయతీ అధికారిజయసుధ,మున్సిపల్‌కమిషనర్‌లుజాకీర్ అహమ్మద్,విక్రం సింహారెడ్డి,వెంకటయ్య,వేణుగోపాల్‌లుపాల్గొన్నారు.

తుంకిమెట్లలో పట్టపగలే చోరీ

ఘటనాస్థలంలో స్ప్రే బాటిల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ రాహూఫ్

బొంరాస్‌పేట్, మార్చి 21, ప్రభాతవార్త:

పట్టపగలే చోరీజరిగిన ఘటన మండలపరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులుతెలిపిన సమాచారంమేరకు ఘటనస్థలాన్ని స్థానిక ఎస్సై రహూఫ్ పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికిచెందిన వడ్ల సంగమేశ్వర్‌చారి ఇంట్లో మధ్యాహ్నం 2.30 గంటలకు అతడిభార్య సుష్మిత ఒంటరిగా ఉన్నసమయంలో గుర్తుతెలియని దుండగుడు ఇంట్లోకివచ్చాడు. రాగానే ఆమెపై స్ప్రే చల్లాడు. అనంతరం ఆమె మెడలోని రెండున్నరతులాల బంగారు పుస్తెలతాడు లాక్కుని ఉడాయించాడు. బాధితురాలి బావ శేఖరాచారి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రహూఫ్ తెలిపారు. గ్రామంలో కానీ, కాలనీలో కానీ అపరిచితవ్యక్తులు కనిపించినవెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

ఆటోచక్రాలకింద పడి చిన్నారిమృతి

శంషాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:

ఆడుకుంటున్న పసిపాపపై ఆటో దూసుకెళ్లడంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో శుక్రవారం జరిగింది. ఆర్జిఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం రాలగూడ సమీపంలో నూతన గృహనిర్మాణం జరుగుతున్నది. అక్కడ పనిచేస్తున్న మేస్త్రికూతురు రెండుసంవత్సరాల చిన్నారి ఆడుకుంటుండగా సిమెంట్‌లోడుతో వచ్చిన ఆటో ఆమెపైనుండిదూసుకెళ్లింది. దీనితో ఆటోచక్రాలకింద పడి నలిగిపోయినచిన్నారి అక్కడికక్కడే ప్రాణాలను వదిలింది. ఈవిషాదసంఘటన జరిగినవెంటనేఆమెను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మరణించింది. దీనితో ఆగ్రహానికిగురైన స్థానికులు ఆటోడ్రైవరును పట్టుకొని చితకబాది, నిందితుడిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

భార్యను దారుణంగా హతమార్చిన భర్త

షాద్‌నగర్, మార్చి 21, ప్రభాతవార్త:

సంసారబాధ్యతలు పట్టించుకోకుండా జులాయిగాతిరుగుతూ భార్యను మద్యం డబ్బులకోసం ప్రతినిత్యం ఇబ్బందిపెడుతున్న ఓభర్త తాగడానికి డబ్బులు ఇవ్వనందుకు భార్యను గొడ్డలితోనరికి చంపిన ఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ పట్టణ సిఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల పరుశురాములు తనభార్య జమునను గురువారం రాత్రి గొడ్డలితో గొంతుపైన నరికినట్లు తెలిపారు. మద్యంకోసం భార్యను డబ్బులు డిమాండ్ చేయగా ఇవ్వలేదని భార్యను కోపంతో హతమార్చినట్లు తెలిపారు. జమున శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. భర్త పరుశురాములును పోలీసులు అదుపులోకితీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, వారి వివాహాలుకూడా జరిగిపోయాయని తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ విజయ్‌కుమార్ తెలిపారు.

గోడకూలి ముగ్గురువ్యక్తులకు తీవ్రగాయాలు

కీసర, మార్చి 21, ప్రభాతవార్త:

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అహ్మద్‌గూడలోని పటేల్ ఫామ్ హౌస్‌లో పనిచేస్తుండగా గోడకూలి ముగ్గురువ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం కీసర పోలీస్‌స్టేషన్‌పరిధిలో జరిగింది. ఈఘటనతో చెన్నాపురం గ్రామానికిచెందిన బస్వప్ప(54),శరణప్ప(30),లక్ష్మణ్(32) అనే ముగ్గురు కూలీలు తీవ్రంగాగాయపడ్డారు. స్థానికులు108కి సమాచారమందించగా 108 సిబ్బంది చిత్రం రవి,పైలట్ రాంబాబులు వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రగాయాలతో పనిప్రదేశంలో పడి ఉన్న క్షతగాత్రులను అంబులెన్స్‌లోకి తీసుకుని అత్యవసర వైద్యపరీక్షలు నిర్వహించడంతోపాటు బస్వప్ప అనేవ్యక్తికి తీవ్రగాయాలు అవడంతో నాడీవేగం, శ్వాస సరిగ్గా లేకపోవడంతో 108 సిబ్బంది చిత్రం రవి ఈఆర్‌సిపి ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ ఫిజిషియన్ డాక్టర్ మనీష్‌కి సమాచారం అందించగా వారు ఇచ్చే సలహాలు సూచనలు సక్రమంగా పాటిస్తూ అంబులెన్స్‌లోనే అత్యవసర పరిస్థితుల్లో బస్వప్పకు గోల్డన్ అవర్‌లో చికిత్సచేస్తూ తక్కువ సమయంలో నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ సిటీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ ఉత్సవాలు

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ కళాశాల సంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్

చార్మినార్,మార్చి 21 ప్రభాతవార్త : ప్రపంచంలో అత్యధిక శాతం యువత భారతదేశంలోనే ఉన్నారని,దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ యూత్ వేడుకలను నిర్వహిస్తున్నదని కళాశాల విద్యాశాఖ సంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్ అన్నారు.వికసిత్‌భారత్ యూత్ పార్లమెంట్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ సిటీ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్,సమన్వయ కర్త డాక్టర్ నాగరాజు,జూర్యీ సభ్యురాలు శ్రావ్యారెడ్డి,న్యాయవాది శ్రీ కాంత్,డాక్టర్ కె.భాస్కర్,వ్హాదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా,ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్.నాగరాజు ,ప్రొగ్రాం అధికారులు డాక్టర్ సుదక్షణ,డాక్టర్ కృష్ణ,చంద్ర,డాక్టర్ కె.భాస్కర్,డాక్టర్.వి.శ్రీదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

అమ్మ వారికి ప్రత్యేక పూజలు

అమ్మవారిని దర్శించుకున్న పాతబస్తీ క్రాంతి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు

చార్మినార్,మార్చి 25 ప్రభాతవార్త : పాతబస్తీ లాల్‌దర్వాజ, పూలబండ ప్రాంతానికి చెందిన క్రాంతి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం కడ్తాల్ శ్రీ మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మ వారికి పూజలు నిర్వహించి చీర,ఒడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు,సీనియర్ బిజెపి నాయకులు రమేష్ యాదవ్,అసోసియేషన్ ప్రతినిధులు జి.మహేష్, సంతోష్ సింగ్,రాజు,రాము,రవి యాదవ్,తులసీ, శ్రీనివాస్, ప్రతాప్,సంజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు

పోరాటాలు నిర్వహిస్తేనే జీతాలు పెంచుతారు

- జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి

అత్తాపూర్ మార్చి21,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ చౌరస్తాలో శుక్రవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ ఆయన ఆధీనంలోనే పెట్టుకోవడం జరిగిందని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో మున్సిపల్ సంస్థ లో పనిచేస్తున అన్ని రంగాల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు జరుగుతాయని కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి కార్మికుల సమస్యల మీద కనీస వేతనాల మీద మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉంది. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహిస్తామని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ , నరసింహ, రమేష్, ఇందిరమ్మ, శాంతమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మపరిరక్షణకు అహల్యాదేవి కృషి స్ఫూర్తిదాయకం

ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:

ధర్మపరిరక్షణకు, జ్యోతిర్లింగాల పునర్నిర్మాణం, ఆలయాల అభివృద్ధికి అహల్యాదేవవి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి దాయకమని విశ్వమాంగళ్య సభ జాతీయ సహా సంఘటనా కార్యదర్శి గాయత్రి లోమ్టే అన్నారు. శుక్రవారం నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ బాగ్‌లింగంపల్లి లోని ఆర్‌టీసీ కళ్యాణ మండపంలో రాష్ట్ర సమర్ధ-దేవి అహల్యకీ పుణ్యగాధ పేరుతో నాటిక ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదున్నరకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనకు పారిశ్రామిక వేత్త భగవత్‌జీ మహేష్ బల్వ్డా, సంస్థ జాతీయ ఉపాధ్యక్షురాలు నళిని హావ్రే తదితరులు హాజరవుతారని అన్నారు. నాగపూర్‌కు చెందిన 45 మంది కళాకారుల బృందం ఈ నాటికను ప్రదర్శించనున్నారని, దేశంలోని 51 ప్రాంతాల్లో ప్రదర్శించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రదర్శన ఇప్పటికే 21 ప్రాంతాలలో పూర్తి చేశారని పేర్కొన్నారు. ఏక్ శ్యామ్-దేశ్‌కే నామ్ ట్యాగ్ లైన్‌తో నిర్వహించనున్న నాటిక ప్రదర్శనకు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

యూనియన్ పరిచయ సమావేశం

నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం రాజబాబు, జెజిఎం షాహిన్, ఎచ్ ఆర్ కార్తీక్ తో శుక్రవారం జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో యూనియన్ లీడర్, ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ లీడర్స్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం యూనియన్ లీడర్స్ కార్మికులతో కలిసి ఎచ్ఎంటి కంపెనీని పర్యవేక్షించి.. కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్స్, కార్మికులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి, కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కారించడానికి హామీ ఇచ్చారని అన్నారు. రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడ చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్, రతన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీ నరసింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో "హే దమ్" ఆధునిక వీధి నాటిక..

నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త

హైదరాబాద్ రంగస్థల కళల శాఖ ద్వితీయ సంవత్సరం ప్రాయోగిక పరీక్షలో భాగంగా రంగస్థల కళల శాఖ విద్యార్థులచే "హే దమ్" ఆధునిక వీధి నాటిక తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి పరిపాలనా భవన ప్రాంగణంలో శుక్రవారం ప్రదర్శించబడినది. ఈ కార్యక్రమంలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఉపాధ్యక్షులు, ఆచార్య కోట్ల హనుమంతరావు రిజిస్ట్రార్, డాక్టర్ బిహెచ్ పద్మప్రియ శాఖాధిపతి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం బోధన బోధనేతర సిబ్బంది, పరిపాలన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. "హే దమ్" నాటిక రచన ఎస్ఎం బాష, దర్శకత్వం డాక్టర్ ఆచార్య కోట్ల హనుమంతరావు, సంగీత సహకారం గంగాధర్, అనిల్. దర్శకత్వ పర్యవేక్షణ డాక్టర్ రాజు అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉపాధ్యక్షులు వెలిదండ నిత్యానంద రావు ఈ నాటికను ప్రశంసిస్తూ ఇందులో కళాకారులు బాగా చేశారని ఈ నాటిక ప్రధాన ఇతివృత్తం నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలై, ఎలా తన జీవితాల్ని పతనం చేసుకుంటున్నారో చాలా చక్కగా తెలియచేసిందని ప్రశంసించారు. రచన

"హే దమ్" ఆధునిక వీధి నాటికలో పాల్గొన్న విద్యార్థులు

దర్శకత్వం నిర్వహణ చాలా బాగుందని తెలియచేసారు. రిజిస్టార్ ఆచార్య కోట్ల హనుమాతరావు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ నాటిక ఇతివృత్తం విద్యార్థులకు ప్రేరణ కావాలని, డ్రగ్స్ రహిత తెలంగాణా రాష్ట్రం అవ్వాలని అందుకు విద్యార్థులంతా ఈ నాటికను ప్రేరణగా తీసుకోని సమాజంలో తమ వంతు కృషి చేస్తూ యువత ఈ మహమ్మారి వలలో పడకుండా చూడాలని సూచించారు.

విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యం కలిగించే కోర్సులు చాలా అవసరం : కృష్ణప్రదీప్, డాక్టర్ ప్రభు

చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త: విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యం కలిగించడంతో పాటు స్కిల్స్‌ను అభివృద్ధి జరగాలంటే కొత్త కోర్సు వైపు దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని వివేకానంద విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కెపి ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్‌తో వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె .ప్రభు అధ్యక్షతన వివిధ కోర్సులలో పరస్పర సహకారానికి ఒప్పందం కుదిరింది. ఐక్యఏసీ మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాలు సంయుక్తంగా సమన్వయంతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఎన్‌సిఈఆర్‌టి ఫౌండేషన్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కరెంట్ అఫైర్స్, సాఫ్ట్ స్కిల్స్ డెవలప్ మెంట్ కోర్సులలో విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వనున్నారు. ఈ కోర్సులలో విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాన్ని కలిగించడం, స్కిల్స్ ను అభివృద్ధి పరచడం, విద్యా ,పారిశ్రామిక వేత్తలతో కలిసి శిక్షణను ఇప్పించడం లక్ష్యాలుగా నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.కె.ప్రభు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కోర్సును అభ్యసించడం ద్వారా అదనపు నైపుణ్యాలతో పాటు సర్టిఫికెట్ ను పొందుతారని,

కోర్సులలో పరస్పర సహకారానికి ఒప్పందం కుదుర్చుకుంటున్న కృష్ణప్రదీప్, డాక్టర్ కె.ప్రభు తదితరులు

విద్యార్థులు ఈ కోర్సును సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కెపి ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్, చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానాచార్యులు డా. వెంకట రమణ, ఐక్యఏసీ కోఆర్డినేటర్ మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డా. పి. పద్మజ, వైస్ ప్రిన్సిపల్ డా. ఆర్.లావణ్య అధ్యాపకులు ఏ. తిరుపతి, డా.జగన్ తదితరులు పాల్గొన్నారు.

అదరగొట్టిన బంకర్ బస్టర్ టీం

గెలుపొందిన బంకర్‌బస్టర్ టీం

హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:

గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్ వేదికగా జరుగుతున్న ఆరో రియాల్టీ టీనైన్ గోల్ఫ్ టోర్నీలో బంకర్ బస్టర్స్ టీమ్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. శుక్రవారం జరిగిన రెండో రౌండ్ పోటీలో బంకర్ బస్టర్స్ 3.50.5 తేడాతో ఐరా లయన్స్‌పై ఘన విజయం సాధించింది. బంకర్ బస్టర్స్ తరఫున సింగిల్స్‌లో రాజు, ప్రీతమ్ కుమార్ మెరుగైన ఆటతీరుతో కీలక పాయింట్లు ఖాతాలో వేసుకున్నారు. డబుల్స్‌లో మంగర్, శైలేంద్ర జోడీ ఆకట్టుకుంది. రెండు రౌండ్లు ముగిసే సరికి బస్టర్స్ టీమ్ 5.5 పాయింట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నది. మిగతా మ్యాచ్‌ల్లో టూటో రూట్(3), నోవాటెల్(1), కైన్‌డైరీ(2), ఫెయిర్‌వే ఫాల్కన్స్(3), గోల్కొండ గోల్ఫర్స్(2), బాష్ఆన్(1), లవిస్టా క్రూసేడర్స్(1.5) రాణించి టోర్నీలో ముందంజ వేశాయి.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

జగద్గిరిగుట్ట, మార్చి 19, ప్రభాతవార్త

జగద్గిరిగుట్ట ఉషోదయ కాలనీ దగ్గర ఓ గుర్తు తెలియని మృతదేహం అభ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం ఉషోదయ కాలనీ దగ్గర సుమారు 50 నుండి 55 సంవత్సరాలు వయసుగల గుర్తు తెలియని వ్యక్తి స్పృహ కోల్పోయి పడి ఉన్నాడని సమాచారం రావడంతో, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అతన్ని పరీక్షించగా అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. ఆ వ్యక్తి గురించి చుట్టు ప్రక్కల విచారించిన ఎలాంటి ఆచూకి దొరకలేదు. ఆ వ్యక్తికి వడదెబ్బ తగిలి చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. చనిపోయిన వ్యక్తి తెలుపు, బ్లూ, పింక్ చెక్స్ గల షర్ట్, నల్ల ఫ్యాంట్ దుస్తులు, గ్రీన్ కలర్ టవల్ ధరించినట్లు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి

సికింద్రాబాద్, మార్చి 21 ప్రభాతవార్తః

గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో సృహతప్పి పడి ఉన్న గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 17న మధ్యాహ్నం అత్యవసర విభాగం వద్ద గుర్తు తెలియని 50 మహిళ సృహతప్పి పడి ఉండగా సిబ్బంది వెంటనే గాంధీ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్సపొందుతూ మృతి చెందింది. మృతురాలు పసుపురంగు నైటీ, నీలిరంగు జాకెట్ ధరించి ఉంది. మృతురాలికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుల రిమాండ్

అల్వాల్, మార్చి 21 ప్రభాతవార్తః మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అల్వాల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడకు చెందిన ఆకుల సాత్విక్ (26), కాప్రాకు చెందిన కే. మోహన్ చందు (28), ప్రైవేట్ ఉద్యోగులు. వీరిద్దరూ కలిసి 5నెలల కిందట 9వ తరగతి చదువుతున్న మచ్చ బొల్లారంకు చెందిన మైనర్ బాలికలు ఇద్దరిని ఇన్స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకున్నారు. మూడు రోజుల క్రితం కుషాయిగూడలోని హోటల్‌కు తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. మైనర్ బాలికల తల్లిదండ్రులు అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు

సికింద్రాబాద్ ఎంజి రోడ్డులో ఉన్న పార్సివారి ఫైర్ టెంపుల్‌లో ప్రార్థనలు చేసి నూతన సంవత్సర వేడుకలు జరుగుకుంటున్న పార్సీలు

అక్రమ రవాణా వల్లనే ఆర్టీసికి రూ.1000 కోట్లు నష్టం

-సిపిఐ నేత వి.ఎస్.బోస్ ఆరోపణ

సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విచ్చల విడిగా అక్రమ రవాణా కొనసాగడం వల్ల ఆర్టీసీకి సుమారు 1000 కోట్లు నష్టం వస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వ ట్యాక్స్ ఆదాయానికి గండిపడుతున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఇంత నష్టం జరుగుతున్న అటు ఆర్టీఎ అధికారులు గాని, ఇటు ఆర్టీసీ అధికారులకు ఏలాంటి పట్టింపులు లేవని ఆరోపించారు. గతంలో ఆర్టీయేలో తగిన సిబ్బంది లేదనే సాకుతో కాలయాపన చేస్తూ వచ్చిందని, కాని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఎకు కాల్సినంత సిబ్బందిని అందించినప్పటికి అక్రమ రవాణాలో ఏలాంటి తగ్గుదల లేదన్నారు. దీనికి ప్రదాన కారణం అక్రమ రవాణా వెనుక ఉన్న రాజకీయ వ్యవస్థకు ఆర్టీఎ అధికారులు లోంగిపోవడం ఒక కారణం అయితే మరొక కారణం ఆర్టీఎలో పేరుకు పోయిన అవినీతి అని తెలుస్తున్నదన్నారు. అక్రమ రవాణాను అరికట్టడంలో ఆర్టీయే అధికారులపై పత్తిడీ తీసుకు రావడంలో ఆర్టీసీ యాజమాన్యం పూర్తిగా విఫలం చెందిందని ఆయన ఆరోపించారు. ఆర్టీసీ ఎండి పనివిధానం అమలు చేయడంలో కింది స్థాయి అధికారులకు వదిలిపెట్టి తనకున్న గత ప్రాబల్యాన్నిన ఉపయోగించి ఆర్టీఎ అధికారులపై వత్తిడీ తీసుకువచ్చి అక్రమ రవాణాను ఆపి ఆర్టీసీకి 1000 కోట్లు లాభం వచ్చేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

మహిళా నిరుద్యోగులకు ఉచితంగా ఫోటోగ్రఫీలో శిక్షణ

సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త: మహిళా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సాలార్ జంగ్ మ్యూజియం, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సిగ్మా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు ఫోటో గ్రఫీ డిప్లోమో కోర్సు నిర్వహిస్తున్నామని అకాడమీ ఛైర్మన్ ఎం.సి,శేఖర్ తెలిపారు. ఆరు నెలలపాటు హైదరాబాద్ నగరంలో నిర్వహించే ఈ కోర్సును పూర్తి చేసిన తరువాత ఉపాధి పొందవచ్చునని, ఏప్రిల్ 25వ తేదీ నుంచి శిక్షణా తరగతలు ప్రారంభమవుతాయని, అసక్తిగల వారు 7095692175 సెల్‌నెంబరుకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

ముగ్గురు గంజాయి విక్రయదారుల అరెస్టు

- 1280.గ్రాముల గంజాయి స్వాధీనం

నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త : ఎండు గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 1280.గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన గురజాల వరుణ్ కుమార్(20), స్విగ్గి డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. హైదర్షాకోట్ మాధవీనగర్ ప్రాంతానికి చెందిన బేగరి శ్రీకాంత్(30) ర్యాపిడో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అలాగే హైదరాబాద్ ఎస్ఆర్.నగర్ మధురానగర్ ప్రాంతానికి చెందిన సింగారం జయంత్ కుమార్(25) డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. మహారాష్ట్రకు చెందిన వసీం నలుగురు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గంజాయిని తెచ్చి హైదరాబాద్ నగర శివారుల్లో ఉంటున్న కస్టమర్లకు ఇళ్ల వద్దకు వెళ్లి సరఫరా చేస్తున్నారు. విశ్వసనీయంగా సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు శుక్రవారం మాటువేసి పుప్పాలగూడ వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద 1280.గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. మహారాష్ట్రకు చెందిన వసీం పరారీలో ఉన్నాడు. వరుణ్, శ్రీకాంత్, జయంత్ ముగ్గురిపై ఎన్‌డిపిఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

పసిపాపను కాల్చిన ఘటనలో మైనర్ అరెస్ట్

వివరాలు వెల్లడించిన దోమలగూడ పోలీసులు

ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త: ఈనెల 16వ తేదీ సంచలనం రేపిన పసిపాప కాల్చివేత ఘటనలో మైనర్ బాలుడిని దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల ఎన్టీఆర్ స్టేడియంలో చెత్త కుప్పలో గుర్తుతెలియని వ్యక్తులు పసిపాపను కాల్చివేసిన సంగతి తెలిసినదే. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన దోమలగూడ పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కవాడిగూడలోని ఒక బస్తీలో నివసించే ఒక మైనర్ బాలిక, నల్గొండ జిల్లాకు చెందిన మైనర్ బాలుడు ప్రేమించుకోవటంతో కలసి తిరుగుతూ ఉండేవారు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చటంతో ఇంట్లో వారికి కూడా తెలియచేయలేదు. నెలలు నిండక ముందే బాలికకు డెలివరీ కావటంతో పుట్టుకతోనే పాప చనిపోయింది. చనిపోయిన పాపను మైనర్ బాలిక ఒక సంచీలో పెట్టుకుని ఎన్టీఆర్ స్టేడియంలోని చెత్త కుప్పల మధ్య కిరోసిన్ పోసి తగులబెట్టి వెళ్లిపోవటంతో స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బాలికను గర్భవతిని చేసిన మైనర్ బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని, బాలుడు మైనర్ అయినందున జువెనైల్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చెంగిచెర్లలో అనుమతులు లేని ఆసుపత్రులపై దాడులు

-నకిలీ వైద్యులపై కేసు నమోదు
-మందులు సీజ్ చేసిన అధికారులు

ఉప్పల్, మార్చి 21 ప్రభాతవార్త : ఘట్‌కేసర్ మండలం, చెంగిచెర్లలోని పలు ప్రైవేటు ఆసుపత్రులలో శుక్రవారం తెలంగాణ మెడికల్ బోర్డు అధికారులు తనిఖీలు చేపట్టారు. చెంగిచెర్లలోని ప్యూటర్ వెల్ విషర్స్ ఆసుపత్రిలో అర్హత లేని వైద్యులతో చిక్సిత్సలు చేస్తున్నారని అధికారులు గుర్తించారు. పిజి విద్య చేస్తున్న వైద్యులు ఆసుపత్రిలో చికిత్సలు చేస్తున్నారని మెడికల్ బోర్డు అధికారులు డా.వి.నరేష్‌కుమార్, డా.కె.రవికుమార్, కోఆప్ట్ సభ్యులు డా.రఘు, డా.రాజీవ్‌లు తెలిపారు. ఎంబిబిఎస్ ప్రాక్టీస్ చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్‌పై విచారణ చేసినట్లు తెలిపారు. ఇద్దరు రిజిస్టర్ వైద్యులకు నోటీసులు జారీ చేయడంతోపాటు, మరో ఇద్దరు ఆర్ఎంపిలపై కేసులు నమోదు చేసినట్లు తెలంగాణ మెడికల్ బోర్డు అధికారుల చైర్మన్ డా.కె.మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు అకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. చెంగిచెర్ల ప్యూటర్ వెల్ విషర్స్ ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా పార్మసీ చదవిన ఎ.రమేష్ వైద్యులు లేకుండా తనకు తాను వైద్యుడిగా చలామణి అవుతున్నారని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు డా.వి.నరేష్‌కుమార్, డా.కె.రవికుమార్, కోఆప్ట్ సభ్యులు డా.రఘు, డా.రాజీవ్‌లు తనిఖీలలో పాల్గొన్నారని తెలిపారు. సదరు ఆసుపత్రి పరిశీలించగా గత జూన్ 2023లో మేడ్చల్ జిల్లా వైద్యాధికారి నుంచి డా.గౌతమి అనుమతి తీసుకున్నారని, కొన్ని రోజులు పనిచేసి

చెంగిచర్లలో ప్యూటర్ వెల్ విషర్స్ ఆసుపత్రిలో తనిఖీలు చేస్తున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు దృశ్యం.

తర్వాత నిమ్స్‌లో ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లినట్లు తెలిపారు. సదరు వైద్యురాలు వెళ్లిపోయిన తర్వాత ఎ.రమేష్ అనే వ్యక్తి స్వయంగా వైద్యం చేస్తున్నాడని తెలిపారు. అతనికి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. రమేష్‌పై కేసు నమోదు చేశామని, గతంలో తీసుకున్న అనుమతి రద్దు చేయనందుకు డా.గౌతమికి సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అదే ప్రాంతంలో ఎస్ఎల్ఎన్ఎస్ ప్రథమ చికిత్స కేంద్రం మేనేజర్ గణపతి సాయిబాబు అనధికారిక ల్యాబ్ పరీక్షలతోపాటు, యాంటిబయాటిక్,స్టెరాయిడ్ ఇంజెక్షన్లు కలిగి ఉన్నాడని, అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చెంగిచెర్ల గ్రామ పంచాయితీ మ ఉందు ఉన్న పల్స్ హెల్త్ క్లీనిక్ డా.జి.అనిల్‌కుమార్ జనరల్ పిజిషియన్ అని చెబుతున్నారని, అతనికి ఎటువంటి అనుమతులు లేవని వారు తెలిపారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం

వివేకానంద నగర్ కాలనీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్.

యూసుఫ్‌గూడ, మార్చి 21, ప్రభాతవార్త : అసెంబ్లీలో బీసిలకు 42శాతం రిజర్వేషన్‌లు ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం కాంగ్రెస్ పార్టీకే సాధ్

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 4 ప్రభుత్వ, 8 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 537 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, మొదటిరోజు 100శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుండే విద్యార్థులు ఆయాపరీక్ష కేంద్రాలకు రావడం మొదలు పెట్టారు. కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన గదుల కేటాయింపు లిస్టును చూసుకుంటూ కనిపించారు. తొలిరోజు విద్యార్థులు ప్రథమ భాష తెలుగు పరీక్షరాశారు. ఎంఈఓ పాండు, తహశీల్దార్ లలిత, సీఐ ప్రమోద్‌కుమార్ పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

56 మంది ఉచిత వైద్య పరీక్షలు

ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేస్తున్న డాక్టర్లు

కోట్‌పల్లి,మార్చి 21,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో శుక్రవారం నాడు మమత ఆకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హస్పటల్ బాచుపల్లి హైదరాబాద్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్‌పువ్వాడ నయన్‌రాజు మాట్లాడుతూ. గ్రామంలో మల్లేరియా, ఫ్లూ లాంటి జ్వరాలు పక్షవాతం, నరాల జబ్బులు కడుపులో మంట ఎముకలు, కీళ్ళ, నోప్పులు, ఎముకలు విరిగితే సరి చేయుట, క్షయచాతి, జబ్బులు, వంటివి వాటికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో మొత్తం 56, మంది పైగావైద్యపరీక్షలు నిర్వహించామనివారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, కారోబార్ అశోక్, డాక్టర్లు, నర్సులు, పాల్గొన్నారు.

మొదటి రోజు ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంతం

నందిగామ పరీక్ష కేంద్రం వద్ద పోలీసులున్న దృశ్యం

నందిగామ, మార్చి 21 ప్రభాతవార్త : నందిగామ మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. నందిగామ మండల పరీక్షా కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు గైరాజర్ అయినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. పరీక్షల నేపథ్యంలో ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ సింగ్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు పర్యవేక్షి ంచారు. పరీక్షకేంద్రం వద్దఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దేవాలయానికి రూ.1 లక్ష16 వేలు చెక్కు విరాళం

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ

నందిగామ మార్చి,21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన నందిగామలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు శుక్రవారం మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ రూ.1లక్ష 16 వేలు చెక్కు రూపంలో విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో గురు స్వామి గిరీష్ నాయర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంకాయల రామన్న, పట్వారి శ్రవణ్,బి లక్ష్మయ్య యాదవ్, బి సుదర్శన్ గౌడ్, దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బి జంగయ్య గౌడ్, చించేటి కృష్ణగౌడ్,జ్ఞానేశ్వర్, నవపేట్ రవీందర్ గౌడ్‌లు.

ధర్నా నిర్వహించిన ఆశా వర్కర్లు

తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా వర్కర్లు

తలకొండపల్లి మార్చ్ 21 ,ప్రభాతవార్త; తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారంనాడు తమ సమస్యల పరిష్కారం మండలంలోని ఆశవర్కలరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షులు కవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆశా వర్కర్లకు నిధులు కేటాయించాలని, వారికి కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకుమద్దతుగా సిఐటియునాయకులు మద్దతిస్తుండడంతోవారిని అన్యాయంగా పోలీసులు అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్. ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని వేతనాలు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న సంజీవరెడ్డి

మర్పల్లి,మార్చి21 ప్రభాతవార్త : మర్పల్లి మండల కేంద్రంలోని పిల్లి గుండ్ల గ్రామానికిచెందినకోటంకాడి చంద్రయ్యకిందపడి గురువారం నాడు మృతి చెందగా అట్టివిషయం తెలుసు కున్నఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు, జిల్లా గ్రంథాలయమాజీ చైర్మెన్‌స నగారి కొండల్‌రెడ్డి శుక్రవారం నాడు చంద్రయ్య అంత్యక్రియలకు 5వేల రూపాయలు పంపగా కాంగ్రెస్ పారీ జిల్లాప్రధానకార్యదర్శి,మాజీ ఎంపి టిసి సంజీవరెడ్డి గ్రామస్తులతో కలపి మృతుడిఇంటికివెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల పైగాదును వారికి అందించారు. మల్లయ్య, బలయ్య, మల్లేశం, సర్దార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..

నూతన అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ ఘనంగా సన్మానించిన బిజెపి నేతలు

షాద్‌నగర్, ప్రభాతవార్త,మార్చి 21 : బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బిజెపి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ పేర్కొన్నారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పతంగి రాజభూపాల్ గౌడ్‌ను షాద్‌నగర్ సీనియర్ బిజెపి నాయకుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ఆధ్వర్యంలోశంషాబాద్‌లోని ఆయనగృహంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్ నాయకత్వంలో బిజెపి జిల్లాలో మరింతగా బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోబిజెపి నాయకులు దేపల్లి అశోక్ గౌడ్, కమ్మరి భూపాల చారి, కక్కునూరి వెంకటేష్ గుప్త, కందూరి మనోహర్ రెడ్డి ప్రశాంత్ ముదిరాజ్, శేరి విష్ణువర్ధన్ రెడ్డి, మల్చలం మురళీ, ప్యాట అశోక్, శ్యాంసుందర్, శేఖర్‌చారి, హరిభూషణ్, పిట్టల సురేష్, అరవింద్, రొళ్ల రాధిక, రఘు రాములు, తట్టెపల్లి నర్సింలు, బోయ కురుమయ్య, ఈసరి సత్యం, రమేష్, రాజు, రాము, జంబుల నర్సింహ్మ, పాల్గొన్నారు.

పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోబీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పతంగి రాజభూపాల్ గౌడ్‌ను షాద్‌నగర్ సీనియర్ బిజెపి నాయకుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్ రావులు కలుసుకొని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, అత్తాపురం మహేందర్‌రెడ్డి, మిడ్దెగణేష్, నలవోలుప్రతాప్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, బాల్‌రెడ్డి, కరెడ్లనరేందర్‌రెడ్డి,అశోక్‌గౌడ్,ఇంద్రసేనారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, ఆంజనేయులు గోపాల్ గౌడ్, వెంకటేష్‌గౌడ్, వనం శ్రీనివాస్, ఆనంద్ రెడ్డి, శ్రావణ్, సురేష్ నాయక్, హన్మంత్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులున్నారు.

బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న షాద్‌నగర్ బీజేపీ నాయకులు

సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి

కడ్తాల్,మార్చి21,ప్రభాతవార్త: మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనేపునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్లో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వంశీ చంద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్‌రెడ్డి బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్ బిక్య నాయక్, రామచంద్రి, మల్లేష్ గౌడ్, అశోక్, యాదగిరి రెడ్డి, జవిద్, రామకృష్ణ, హిరసింగ్, సుమన్, పాల్గొన్నారు

కార్యకర్తలకు అండగా టిడిపి

ఘట్‌కేసర్,మార్చి 21, ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని టిడిపి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు వేముల సంజీవగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ లింగాపూర్‌లో శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు గుర్జకుంట చంద్రయ్యను ఆయన పరామర్శించారు. మూడు రోజుల క్రితం చంద్రయ్యకు పక్షవాతం వచ్చి బాధపడుతుండటంతో మండల నాయకులతో కలిసి ఆయన ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. చంద్రయ్య ఆరోగ్యం బాగ లేకపోవడంతో ఆర్థికంగాకుటుంబం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. టిడిపి నాయకులు సామల జగన్మోహన్‌రెడ్డి, పాటి సురేందర్‌రెడ్డిలు ఉన్నారు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లెడు చౌదరిగూడ,మార్చి 21,ప్రభాతవార్త: గ్రామాల్లోని మహిళలు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం నర్సింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని మహిళ సంఘాలకు 23కోట్ల రేణాలు ఇచేందుకు లక్ష్యం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లక్షాన్ని పూర్తి చేసినట్లు ఆయన పెర్కొన్నారు. అలాగె పెరటి కోళ్ల పెంపకం, చిరు వ్యాపారాలకు రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాఉ మంజుల, లక్ష్మీ, దేవయ్య, రమేష్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం

పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై,తహశీల్దార్

కొడంగల్,మార్చి21 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల్లో భాగంగా కొడంగల్ పట్టణంలో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. శుక్రవారం మొదటి రోజు తెలుగు పరీక్షలు ఉండడంతో పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు నాలుగు పరీక్షాకేంద్రాల్లో మొదటి రోజు 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు. పదీపరీక్షా కేంద్రాలను తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎస్సై సత్యనారాయణ తనిఖీ చేశారు. కాగా పదీ పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తునిర్వహించారు. ఇదిలావుండగాపదిపరీక్షలనేపథ్యంలో పట్టణం లోని మీసేవాజిరాక్స్ కేంద్రాలనుఎస్సై సత్యనారాయణ మూయించారు.

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

మేడ్చల్, మార్చి 21. ప్రభాతవార్త ః మేడ్చల్‌లో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మేడ్చల్‌లో 2800 మంది పదో తరగతి విద్యార్థుల కోసం 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన మొదటి రోజు పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు విధ్యాధికారి తెలిపారు. విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

జిల్లెడుచౌదరిగూడ, మార్చి 21,పభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. మండలంలో మొత్తం 259మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైరజరు అయినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఎంపీడిఓ ప్రవీణ్‌కుమార్ సందర్శించారు.

మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా నిరంతర పోరాటం

ఫ్యూచర్ సిటీలో కలపాలని సమర శంఖం పూరించిన జేఏసీ నాయకులు

మహేశ్వరం,మార్చి21 ప్రభాతవార్త : మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మహేశ్వరం మండల ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తులరఘుపతి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ పద్మావతి గార్డెన్‌లో జరిగిన జేఏసీ సన్నాహక సమావేశం ఆట, పాట కార్యక్రమంలో జేఏసీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహేశ్వరం మండలం గతపాలకుల నిర్లక్ష్యం వల్ల మహేశ్వరం అన్ని రంగాలలో వెనుకబాటు తరానికి గురవుతుందని దీనంతటికి కారణం మహేశ్వరం మండలంలో ఉన్న నాయకుల వైపల్యమేనని చెప్పారు. గత కొన్ని రోజులుగా మహేశ్వరంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయని వాటిన్నిటికి కారణం ఇక్కడి నాయకుల నిర్లక్ష్యమన్నారు. ఫ్యూచర్ సిటీకి అతి దగ్గరలో ఉన్న మహేశ్వరాన్ని కలిపేవరకు నిరంతర పోరాటినికి సిద్ధం కావాలని ఆయన జేఏసి నాయకులను కోరారు. ఈ ప్రాంతంలో ఫ్యూచర్ సిటీఏర్పాటు అయితే వాణిజ్య సంస్థలు యూనివర్సిటీలు, రోడ్ల విస్తీర్ణం, మంచినీటి వ్యవస్థ, వైద్యం మెరుగుపడుతుందని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన మహేశ్వరం మండలం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన అన్నారు.

మండలానికి ఒక చరిత్ర ఉందని, ఫ్యూచర్ సిటీలో కలిపే దాకా మండల ప్రజల సత్తాను చాటాలని ఆయన సూచించారు.

మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని జేఏసి కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఫోర్త్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలిపితే ఇక్కడి ప్రాంతం రూపురేఖలు మారుతాయని అన్నారు. ఫ్యూచర్ సిటీలో చేర్చాలని కోరుతూ మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధుల బృందం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకుపోనున్నట్లు ఆయన వెల్లడించాఉ. అదేవిధంగా స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలువనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ సలహా దారుడు మనోహర్, జేఏసీ నాయకులు మల్లేష్, యాదగిరిగౌడ్, రాజు నాయక్, ఆద్యానాయక్, సుదర్శన్‌రెడ్డి, జంగయ్య, దోమ యాదగిరిరెడ్డి, ఆవుల యాదయ్య, చంద్రయ్య, నవీన్, మాదవ చారి, నందిగామ నరసింహా, దత్తు నాయక్, మోహన్‌రెడ్డి, రాయప్ప, లచ్చా నాయక్, ఆనందం, కుమార్, పెండ్యాల బాలరాజ్, రాఘవేందర్‌రెడ్డి, నేనావత్ రాజు నాయక్, రమేష్, నరసింహా, లాజర్,సుభాష్, చంద్రకాంత్, వివిధ గ్రామాల రాజకీయ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిసిల రిజర్వేషన్ల పెంపు, ఎస్సి వర్గీకరణపై కాంగ్రెస్ సంబరాలు

-సిఎం రేవంత్‌రెడ్డికి క్షీరాబిషేకం, కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ

ఘట్‌కేసర్, మార్చి 21, ప్రభాతవార్త: బీసీలకు 42కు శాతం రిజర్వేషన్ల పెంపు, ఎస్‌సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ కి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాలప్యాకట్లతో క్షీరాభిషేకం చేశారు.

మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్‌యాదవ్ ఆధ్వర్యంలో శివారెడ్డిగూడ నుంచి రహదారి మీదుగా బస్‌టెర్మినల్ వదరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్‌లో బీఆర్.అంబేద్కర్, యంనంపేట్ చౌరస్తాలోని బాబుజగ్జీవన్‌రాం, సర్దార్‌పాపన్న విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు.

సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్‌వర్గీకరణ, బీసీలకుకులగణన ద్వారా రిజర్వేషన్లు పెంచడంతో బడుగు, బలహీన వర్గాలకు, దళితులకు విద్యా, ఉద్యోగాలు, రాజకీయ పదవులు పొందడానికి తగిన న్యాయం జరుగు తుందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర ద్వారాదేశంలో కులగణన అవస రమని ప్రకటించడంతో మొదటగా తెలంగాణాలో సర్వే చేసి నివేదికను అసెంబ్లీలో ఆమోదించి రిజర్వేషన్లు పెంచిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కు తుందన్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్ ండ్డి, కీసరగుట్ట డైరక్టర్ సామల అమర్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనే యులు, మత్స్యసొసైటీ డైరక్టర్ మొడబొయిన వెంకటేశ్, సహకార సంఘం డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, బిబ్లాక్ మహిళా అధ్యక్షులు బర్ల అనిత, మండల అధ్యక్షురాలు పైళ్ల లత, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, పోచారం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్ గడీల సంజీవరెడ్డి, మెట్టు రమేశ్, గాయరు విశ్వనాథం, మెడబొయిన జంగయ్య, డొంకెన శంకర్‌గౌడ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు తోటకూర రాహుల్‌యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు మామిండ్లకార్తీక్‌యాదవ్,ఫారూఖ్,శ్రీనివాస్,మహ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్, కవాడి వామన్‌రెడ్డి, బొక్క సత్తిరెడ్డి, నర్సింహ్మ పాల్గొన్నారు.

శివారెడ్డిగూడ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సీతారామంజనేయ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి మార్చి 21,ప్రభాతవార్త; తలకొండపల్లి మండల పరిధిలోని చీపునంతల గ్రామంలోనూతనంగా సీతారామాంజనేయ స్వామి దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ దేవాలయం నిర్మించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించార్యు. ఈఉత్సవాలకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్రఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి లు ముఖ్య అతిథులు హాజరైనారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి, సీతారాముల దేవాలయాల్లోప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామప్రజలందరూ ఐకమత్యంతో గ్రామంలో దేవాలయాల నిర్మించుకొని భక్తిమార్గంఎన్నుకోవడంశుభపరిణామని భక్తిమార్గం ప్రతిఒక్కరికి ఆదర్శంగా మెలగాలని, భగవంతుడు ఆగ్రామప్రజలకుఎల్లప్పుడు దీవెనలు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలశాలువాతోవారికి ఘనంగా సత్కరించారు. మండల మాజీ ఉపాధ్యక్షులుజనార్దన్ రెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ మాజీ ఉపసర్పంచ్ నరోత్తంరెడ్డి,మాజీసర్పంచ్‌వెంకటయ్య, బాలకుమార్ గౌడు, నరసింహారెడ్డి, జగన్‌రెడ్డి,టిఆర్ఎస్‌మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, పర్వతాల్ యాదవ్,గిరి, మల్లేష్, చెన్నయ్య సుదర్శన్ గౌడ్, రాజు,అభినవ్ రమేష్ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

శంకర్‌పల్లి,మార్చి21,ప్రభాతవార్త: మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్, మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగే వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రక్తదాన శిబిరం

ఆమనగల్లు, మార్చి21, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో శనివారంరక్తదానశిబిరంనిర్వహిస్తున్నట్లుజూలూరి రాఘవేందర్ మిత్రబృందం తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అసువులు బారిన జూలూరి రాఘవేందర్ స్మారకార్థం ఈరక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ సహకారంతో పట్టణంలోని గాంధీచౌక్ దగ్గర రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆరోగ్యవంతమైన యువతీయువకులు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని వారు కోరారు.

28న కొబ్బరికాయల వేలం

షాబాద్,మార్చి 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 28న కొబ్బరికాయల వేలం వేస్తున్నట్లు ఆలయ చైర్మన్, ఏవో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయల వేలాన్ని దక్కించుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..షాబాద్, మార్చి 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగర్ గూడ కక్కులూరు గ్రామాల్లో శనివారం విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మల సరికివేత కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. నాగర్ గూడ గ్రామంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కక్కులూరులో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సర

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన..

-వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

అయ్యప్పస్వామి దేవాలయంలో ధ్వజస్తంభవేడుకల్లో భక్తులకోలాహలం

నందిగామ, మార్చి 21, ప్రభాతవార్త:

నందిగామమండలంలో శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు గురుస్వామి గిరీష్‌నాయర్ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ధ్వజస్తంభ దాత వేణుగోపాల్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీసభ్యులు, స్వాములు, చుట్టూర గ్రామాలప్రజలు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

-సిపిఎం మండల కార్యదర్శి బాలరాజ్

కందుకూరు, మార్చి 21, ప్రభాతవార్త:

గ్రామీణప్రాంతాలలో ప్రజలకు నిరంతరం ఆరోగ్యసేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల శ్రమకుతగ్గ వేతనం అందించాలని గతంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుట్ట బాలరాజ్ డిమాండ్‌చేశారు. ఆశావర్కర్ల డిమాండ్‌ల సాధనకు ఈనెల 24 నిర్వహించే చలో హైద్రాబాద్ కార్యక్రమంపైన మండల వైద్యాధికారికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకు ధీటుగా ప్రభుత్వం నిర్దేశించే కార్యక్రమాలను సమర్థవంతంగా ఆశావర్కర్లు విధులు నిర్వర్తిస్తున్నారని అయితే వారికి పనికితగ్గ వేతనం అందడంలేదన్నారు. గతంలో బిఆర్ఎస్‌ప్రభుత్వం కార్మికులసమస్యలపైన స్పందించలేదని ఆసమయంలో కార్మికులు ఆందోళనను నిర్వహించగా ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ కార్మికులసమస్యలు, డిమాండ్‌లు న్యాయసమ్మతమైనవని ప్రభుత్వాలు ఏవైనా కార్మికుల హక్కులను కాపాడాలని పేర్కొనడం జరిగిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి యేడాదిదాటినా కార్మికుల సమస్యలపట్ల మాట్లాడడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పాలకులు ఎవరైనా కార్మికులహక్కులు పోరాడి సాధించుకోవడమే శరణ్యమని అందులోభాగంగా ఆశావర్కర్లు ఈనెల 24 చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆయాగ్రామాల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన 10వతరగతి పరీక్షలు

-వందశాతం హాజరైన విద్యార్థులు

కందుకూరు, మార్చి 21, ప్రభాతవార్త:

కందుకూరుమండలంలో పదవతరగతిపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకుచెందిన 778మంది విద్యార్థులకు నాలుగు పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగింది. శుక్రవారం తొలిరోజు తెలుగు మొదటిపేపర్ జరుగగా నాలుగు కేంద్రాలలో కలిపి 778మంది విద్యార్థులు పరీక్షలురాసినట్లు మండలవిద్యాధికారి నర్సిహ్మ తెలిపారు. పరీక్షాకేంద్రాలవద్ద ప్రశాంతవాతావరణం ఉండేవిధంగా పరీక్షాకేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులులేకుండా ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన సూచించారు.

జిల్లా బిజెపి అధ్యక్షుడిని సన్మానించిన శంషాబాద్ నాయకులు

-కొలను ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం

రాజ్‌భూపాల్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

శంషాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:

రంగారెడ్డిజిల్లా భారతీయజనతాపార్టీ అధ్యక్షుడుగా నియమితులైన పంతంగి రాజుభూపాల్‌ను శంషాబాద్ మున్సిపల్ బిజెపినాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీసభ్యుడు కొలను ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దయెత్తున వాహనాల్లో తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజగోపాల్‌నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో బిజెపి పటిష్టంగా మారుతుందని ప్రదీప్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. రాజగోపాల్ నియామకంతో నాయకులు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం ఉరకలువేస్తున్నదన్నారు. రాజగోపాల్‌ను కలిసి సన్మానించినవారిలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీమెంబర్ కొలను ప్రదీప్‌రెడ్డి, బాతుకు శ్రీనివాస్‌యాదవ్. గోవర్ధన్‌రెడ్డి, పిల్లనగ్రోయిలవంశీయాదవ్, వీరేందర్‌రెడ్డి, రాహుల్‌గాజుల, కొలన్‌వేమారెడ్డి, భరత్‌రెడ్డి, బంటి, బంటిరెడ్డి, వినయ్, నాని, కూచిరెడ్డిచెన్నారెడ్డి, మల్లేష్, మహిళానాయకురాలు కమలమ్మ, సంతోష పాల్గొన్నారు.

పదిలో జిపిఏ సాధించిన విద్యార్థులకు ట్రస్మా ఆధ్వర్యంలో నగదు పురస్కారం

పాఠశాలయాజమాన్యానికి నగదు అందజేస్తున్న ట్రస్మాసంఘం నాయకులు

వికారాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:

గత సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ట్రస్మా, విజ్ఞాన సరోవర ప్రచురణ అధినేత కొండా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రూ.1000 నగదు పురస్కారాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి అందజేశారు. శుక్రవారం పట్టణంలోని శ్రీవివేకవాణి విద్యాలయంలో ట్రస్మాసంఘం సమావేశం నిర్వహించారు.జిల్లాలో 10/10జిపిఏ సాధించిన 38మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల ను ప్రోత్సహించడానికి ఈ నగదు పురస్కారాలు ఇస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా వికారాబాద్‌లో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం కూడా విద్యార్థుల ను ప్రోత్సహించడానికి తమసంస్థద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం.నాగయ్య, జాయింట్ సెక్రటరీ బస్వరాజ్, రాష్ట్ర సలహాదారు ముజూర్ రెహమాన్, జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకట్‌రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రకాష్, నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ వివిధపాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

పూడూరులో ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

పూడూరు, మార్చి 21, ప్రభాతవార్త:

పూడూరు మండలంపరిధిలోని ఆయాసెంటర్లలో శుక్రవారం 10వ తరగతి తెలుగుపేపర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంపరిధిలోని చెన్‌గోముల్ పరీక్షాకేంద్రంలో 200మంది విద్యార్థులకు ఇద్దరు గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. మన్నెగూడ పరీక్షాకేంద్రంలో 187మంది విద్యార్థులు, పూడూరు పరీక్షాకేంద్రంలో 220మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని వివరించారు.

ఆధునీకరణ పనులతో బస్‌స్టాండ్‌కు మహర్దశ

నవాబుపేట, మార్చి 21, ప్రభాతవార్త:

మండలకేంద్రంలో1987లో ఇందిరాక్రాంతిపథకం ద్వార గ్రామస్తులు, రోడ్డురవాణాసంస్థ సంయుక్త సహకారంతో సకలసౌకర్యాలతో మండలకేంద్రంలో నిర్మించారు. 1990లో ప్రారంభించారు. అప్పటి నుండి ఈబస్‌స్టాండ్ ప్రయాణికులకు సేవలందిస్తోంది. కొన్నాళ్ళు అన్నిసౌకర్యాలతో ప్రజలకు ఉపయోగపడిన బస్‌స్టాండ్ ఆటోలతాకిడికి అతలాకుతలమైన ఆర్టీసీ కుదేలయింది. దీంతో బస్సుల్లో ప్రయాణం తగ్గింది. బస్‌స్టాండ్‌లో బస్సులకోసం నిరీక్షించేప్రయాణికులు తగ్గుముఖంపట్టారు.అప్పటి నుండి బస్‌స్టాండ్‌లోకి బస్సులను తీసుకువెళ్ళకుండా నేరుగా బయటనుండి నడపటం రివాజుగా మారింది. దీంతో బస్‌స్టాండ్ సంచార జాతులకు ఆవాసంగా మారింది. అపరిశుభ్రతకు నిలయంగా తయారయింది. నిర్మానుషంగా ఉండటం, విద్యుత్ దీపాలు లేకపోవడంతో భిక్షాటన చేసుకునే ఓమహిళను బస్‌స్టాండ్‌లో దారుణంగాహత్యచేసిన సంఘటనకూడా జరిగింది. ఈవిధంగా నిరుపయోగంగా మారిన బస్‌స్టాండ్‌కు పునరుద్ధరణ పనులు చేపట్టారు. సరిహద్దుకు పూర్తిగా ప్రహరీగోడ నిర్మాణం చేశారు. విద్యుత్‌సరఫరాను, మంచినీటి సౌకర్యాన్ని, పునరుద్ధరించారు. బస్సులను బస్‌స్టాండ్‌లోకి మళ్లించి ప్రయాణికులకుసౌకర్యంగాఏర్పాటుచేశారు. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు చురుకుగా సాగుతున్నాయి.ఈబస్‌స్టాండ్‌లో రెండుదుకాణాల సముదాయం, క్యాంటిన్, మూత్రశాలలు, నాలుగుబస్సులు నిలిపే ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. వీటిని పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయి. దీంతో బస్‌స్టాండ్ పూర్వవైభవం సంతరించుకొంటోంది. ఈసందర్భంగా ప్రయాణికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. అంతేకాకుండా పర్యవేక్షణకోసం ఓ అధికారినికూడా ఆర్టీసీ అధికారులుఏర్పాటుచేశారు.దీంతో బస్‌స్టాండ్‌లో ప్రయాణికులు అధికసంఖ్యలో బస్సులకోసం నిరీక్షిస్తూ సురక్షిత ప్రయాణం చేస్తున్నారు. అయితే బస్సులు నిలబడే స్థలాన్ని సిసి రోడ్డుగా నిర్మాణం చేయాలని ప్రస్తుతం మట్టిరోడ్డు ఉండటంతో బస్‌స్టాండ్ దుమ్ముతోనిండిపోయి ప్రయాణికులకు కొంత ఇబ్బందిగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులుస్పందించి సిసి రోడ్డునిర్మాణం చేయించాలని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బస్‌స్టాండ్ ప్రాంగణంలో వ్యర్థాలువేశారని, పిచ్చిమొక్కలు విరివిగా పెరిగాయని వాటినితొలగించాల్సిన అవసరం ఉన్నదని కొందరన్నారు. ప్రధానరోడ్డుప్రక్కనగల ఆర్టీసీస్థలంలో దుకాణాల సముదాయాన్ని నిర్మాణంచేయాలని గతంలో అధికారులు సమాలోచనలు చేసినప్పటికీ ఆచరణలోపెట్టలేదని ప్రస్తుతం దుకాణాల సముదాయానికీ ఆదరణవున్నదని సంబంధిత అధికారులు పునరాలోచనచేసి దుకాణాలసముదాయాన్ని నిర్మాణం చేయించిన్లయితే ఆర్టీసీకి కొంతఆదాయం సమకూరుతుందని ఈదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పరిశీలకులు సూచిస్తున్నారు.



మండల కేంద్రంలోని బస్‌స్టాండ్

ఉచితవైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ మాజీచైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ పరిధిలోని బీద ప్రజలకు నీలిమా ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అందించాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆస్పత్రి చైర్మన్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని ఎమ్మెల్యేకు చెందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన నియోజకవర్గ ప్రజలు అయిన జనగామవాసులకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారు. జనగామ ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించినట్లుగా పోచారం మున్సిపల్ ప్రజలకు సైతం ఉచితంగా వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యేను నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి తెలిపారు.

ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్

ఏపివో అరుణకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనునాయక్

షాద్‌నగర్, మార్చి 21, ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం కింద పనిచేస్తున్న కార్మికులసమస్యలు సత్వరమే పరిష్కరించాలని తెలంగాణవ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం బూర్గులగ్రామంలో పనిచేస్తున్న ఉపాధిహామీకూలీలతో మాట్లాడి వారిసమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధికూలీలకు ఎండనుంచి ఉపశమనం కల్పించేందుకు టెంట్లు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, పనిదినాలను 100రోజులనుండి 200రోజులకు పెంచాలని డిమాండ్‌చేశారు. అనంతరం పలుసమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏపివో అరుణకు అందజేసినట్లు శ్రీనునాయక్ పేర్కొన్నారు. ఏపివో అరుణస్పందిస్తూ నేటినుండి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటిసౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించినట్లు శ్రీనునాయక్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయకార్మికులు లాలయ్య, పెంటయ్య, అంజయ్య, కృష్ణయ్య, యాదమ్మ, అలివేలు, పవన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి ఔదార్యం

-హనుమాన్ ఆలయనిర్మాణానికి లక్షరూపాయల విరాళం

షాద్‌నగర్, మార్చి 21, ప్రభాతవార్త:

ఫరూఖ్‌నగర్‌మండలం మధురాపురం గ్రామపంచాయతీపరిధిలోని మంగలిగడ్డ తండాలో నూతనంగానిర్మిస్తున్న హనుమాన్‌దేవాలయనిర్మాణానికి మధురాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ యువనాయకుడు పినమోని శ్రీనివాస్ లక్షరూపాయలను శుక్రవారం విరాళంగా అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికకార్యక్రమాల్లో అందరూపాల్గొనాలని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన తొలిరోజు 10వతరగతి పరీక్షలు

బంట్వారం మండలకేంద్రంలో మోడల్‌స్కూల్ పదవతరగతి పరీక్ష రాయడానికి వెళుతున్న విద్యార్థులు

కోట్‌పల్లి, మార్చి 21, ప్రభాతవార్త;

పదోవ తరగతి పరీక్షలపై అధికారులు చేపట్టిన చర్యలు ఫలించాయి కోట్‌పల్లి మండలకేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం తొమ్మిదిన్నరనుంచి మధ్యాహ్నం పన్నెండున్నర గంటలవరకు పరీక్ష జరిగింది. పరీక్ష సమయానికంటే ముందే విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష పర్యవేక్షకులు ప్రతి విద్యార్థిని పరిశీలించి లోపలికి అనుమతించారు. నిర్ణీతసమయానికి ఐదు నిమిషాలు ఉండటంతో ఒక్కరు కూడా ఆలస్యంగా రాలేదు. మొదటిరోజు 187మందికి 187మంది హాజరైనట్లు మండలవిద్యాధికారి చంద్రప్ప తెలిపారు.పరీక్షాకేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బంట్వారంలో 201మంది హాజరు..

బంట్వారం మండలకేంద్రంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు 201 గాను 201మంది విద్యార్థులు పరీక్షరాయడం జరిగిందని మండల విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు, తెలిపారు. పరీక్షాకేంద్రంవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

పరీక్షాకేంద్రాలను తనిఖీచేసిన డిఎస్పీ

పరీక్షాకేంద్రాలను తనిఖీచేస్తున్న డిఎస్పీ

పరిగి, మార్చి 21, ప్రభాతవార్త:

వికారాబాద్‌జిల్లా పరిగి పట్టణకేంద్రంలోని పదవతరగతి పరీక్షాకేంద్రాలను పరిగి డిఎస్పీ శ్రీనివాస్ తనిఖీచేశారు. పరిగిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రాన్ని శనివారం సందర్శించారు. పరీక్షాకేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన భద్రత,వసతులగురించి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులకు, పరీక్షాకేంద్రాల నిర్వహణసిబ్బందికి పలుసూచనలను అందించారు.

ఆశావర్కర్లకు పారితోషకం రూ.26వేలు ఇవ్వాలి

కీసర, మార్చి 21, ప్రభాతవార్త:

కేంద్రప్రభుత్వం ఆశావర్కర్లకు పారితోషకాల స్థానంలో 26వేల రూపాయలు కనీసవేతనంగా నిర్ణయించాలని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లానాయకురాలు జయప్రద డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆశావర్కర్ల యూనియన్ కేంద్రకమిటీ పిలుపుమేరకు కీసర ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ముందు నిరసనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్‌వేతనం నిర్ణయించి కనీసవేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, నాలుగు లేబర్‌కోడ్లను రద్దు చేయాలని అన్నారు. సామాజికభద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం స్పందించి ఎన్నికలముందుఇచ్చినహామీలను అమలుచేయాలనిడిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలోజిల్లానాయకులు యాదమ్మ,పుణ్యవతి,రాధ,భాగ్య,ఆశావర్కర్లు కటికం సునీత,శంకరమ్మ,రాణి,మడూరి సరస్వతి,మంగ,ఈ.భాగ్య,సాయిలత, పుష్పలత,వినోద,వరలక్ష్మి,సువర్ణ,కవిత,సంధ్యలు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూలుకు కసరత్తు

- రాబడిలో వికారాబాద్ ముందంజ
- మొండి బకాయిలే రూ.4.70 కోట్లు
- చెల్లని చెక్కుపై అధికారులు సీరియస్

ప్రభాతవార్త, వికారాబాద్‌జిల్లా ప్రతినిధి:

ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతోంది. ఆస్తి పన్ను రాబట్టేందుకు మున్సిపాలిటీలు కసరత్తులు చేస్తున్నాయి. అధికారులు, సిబ్బంది గల్లీగల్లీ తిరిగి పన్నులు వసూలు చేస్తున్నారు. ఎక్కడకు వెళ్లినా సిబ్బందికి మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. పలుచోట్ల స్వచ్ఛంధంగా పన్నులు చెల్లిస్తుండగా కొన్ని చోట్ల మొండి బకాయిదారులు ఎగవేస్తున్నారు. ఇటీవల ప్రత్యేక టీములను ఏర్పాటు చేసిన ఆస్తి పన్నుల రాబడికి చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. తాండూరులో ఇప్పటి వరకు 36 శాతం మాత్రమే పన్నులు వసూలు అయినట్లు అధికారవర్గాల సమాచారం. వికారాబాద్‌లో మాత్రం 70 శాతం వరకు రాబట్టడం గమనార్హం. తాండూరు మున్సిపల్ పరిధిలో ఎక్కువగా వాణిజ్యపరమైన ఆస్తులు ఉన్నాయి. మొండి బకాయిలు పేరుకుపోయాయి. వారి నుంచి వసూలు చేయడం సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఇటీవల పన్నుల వసూలుకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేశారు. నిరంతరం సిబ్బందిని పురమాయించేందుకు ప్రత్యేక అధికారులను కూడా నియమించారు. పరిగి, కొడంగల్ మున్సిపాలిటీల్లో ఆస్తుల సంఖ్య తక్కువగా ఉన్నందున డిమాండ్ తక్కువగా ఉంది. ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీ తాండూరులో డిమాండ్, పెనాల్టీలు కలిపి రూ.9.20 కోట్లు రాబట్టాల్సి ఉంది. వార్షిక ఆస్తి పన్ను డిమాండ్ 4.50 కోట్ల రూపాయలు ఉండగా మిగిలినన్నీ మొండి బకాయిలు కావడం గమనార్హం. ఏళ్ల తరబడి పన్ను ఎగవేతదారుల నుంచి ఈసారి ముక్కు పండి వసూలు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.3.46 కోట్లు వసూలు చేశారు. తాండూరులో 14,250 ఆస్తులకు పన్నులు వసూలు చేస్తున్నారు. వాటిలో సినిమా హాళ్లు, ఫంక్షన్‌హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, విద్యాసంస్థలు, బహుళ అంతస్తులు ఉన్నాయి. ఓ సినిమా హాలు యజమాని మూడేండ్లుగా పన్ను బకాయి పడినట్లు మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. మరో ఫంక్షన్ హాలు నిర్వాహకులు రూ.9 లక్షల వరకు మొండి బకాయి పడినట్లు తెలిపారు. సదరు ఫంక్షన్ హాలు యజమాని రూ.6 లక్షల చెల్లని చెక్కు ఇవ్వడం పట్ల అధికారులు మండిపడుతున్నారు. త్వరలో చెక్ బౌన్స్ కేసు వేస్తామని స్పష్టం చేశారు. వికారాబాద్‌లో ఆస్తుల సంఖ్య వెయ్య లోపే ఉన్నాయి. రూ.4 కోట్ల డిమాండ్ ఉండగా ఇప్పటి వరకు 70 శాతం వసూలు చేసినట్లు సమాచారం. వివరాలు వెల్లడించేందుకు వికారాబాద్ అధికారులు సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇక పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు చాలా చిన్నవి. అక్కడ ఆస్తుల సంఖ్య కూడా మరీ తక్కువగా ఉన్నాయి. యేటా రూ.కోటి వరకు పన్ను రాబడికి కసరత్తు చేస్తున్నారు. భారీ ఆస్తులు లేకపోవడం వల్ల ఆస్తి పన్ను ఎక్కువగా సమకూరడం లేదు. మరో వారం రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున అధికారులు, సిబ్బంది పన్నుల వేట వేగమంతం చేశారు.

విద్యార్థులు ధైర్యంగా పరీక్షలురాయాలి

విద్యార్థులతో కరచాలనంచేస్తూ పరీక్షలు బాగా రాయాలని చెబుతున్న మాజీచైర్మన్ చంద్రారెడ్డి

కీసర, మార్చి 21, ప్రభాతవార్త:

విద్యార్థులు పరీక్షలు ధైర్యంగా రాయాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం జిల్లాపరిషత్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులు పరీక్షాకేంద్రానికి వెళ్లి కరచాలనం చేసి ఆల్‌దిబెస్ట్ చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలురాసేటప్పుడు ఉపాధ్యాయులు చెప్పినసూచనలు పాటించాలని అన్నారు. పరీక్షాకేంద్రంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లుచేశారని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు మంచిగారాసి అందరూ పాస్‌కావాలని ఆభగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన పూడూరు దామగుండం కోనేరు

పూడూరు, మార్చి 21, ప్రభాతవార్త:

వికారాబాద్‌జిల్లా పూడూరు మండలకేంద్రం సమీపంలో వెలసిన శ్రీ దామగుండం రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీసభ్యులు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. 23వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అఖండదీపారాధన,ధ్వజారోహణము, 24వ తేదీ సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండం,రుద్రాభిషేకం,సాయంత్రం 6గంటలకు శ్రీపార్వతీరామలింగేశ్వర కళ్యాణోత్సవము, రాత్రి10గంటలకు రథోత్సవం మొదలైన కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. 25వ తేదీ మంగళవారం ఉదయం10గంటలకు బిల్వపుష్పార్చన,రాత్రి9గంటలకు దీపోత్సవం,26వతేదీ బుధవారం ఉదయం6గంటలకు రుద్రాభిషేకం, పుష్పార్చన,27వతేదీగురువారం రుద్రాభిషేకం,చక్రతీర్థం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు. ఈకార్యక్రమాలకు వికారాబాద్,రంగారెడ్డి,సంగారెడ్డి,మహబూబ్‌నగర్ తదితర జిల్లాలనుండి భక్తులు భారీసంఖ్యలో హాజరై జయప్రదంచేయాలని విజ్ఞప్తిచేశారు.

నేడే ఉద్యానవన అవగాహన గ్రామసభ

యాచారం, మార్చి 21, ప్రభాతవార్త:

పైలెట్ ప్రాజెక్టు ఉద్యానవన గ్రామసభలను శనివారం నిర్వహించినున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం ఉద్యానవన అధికారిణి నవీన తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం ఉద్యానవనం అధికారిని నవీన విలేకరులతో మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ, గౌరెల్లి, చౌదర్పల్లి, గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఉద్యానవన పంటలపై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయాగ్రామ పంచాయతీలలో ఉద్యానవనంపై ఆయాశాఖల అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్న సందర్భంగా రైతులనుండి దరఖాస్తు స్వీకరించి వారికి నాణ్యమైన ఆధునిక యంత్రాలు తదితరులు అంశాలపై అవగాహనకల్పించినట్లుతెలిపారు. ఈఅవకాశాన్ని ఉద్యానవన సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పరీక్షాకేంద్రాలను పరిశీలించిన ఎంపిడివో

పరీక్షాకేంద్రంవద్ద ఎంపిడివో, సిఐ, సెక్రటరీ ఉపాధ్యాయులు

యాచారం, మార్చి 21, ప్రభాతవార్త:

పదవతరగతి పరీక్షాకేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సవ్యంగా ఉన్నాయని యాచారం ఎంపిడివో నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని శుక్రవారం ప్రారంభమైన ఐదు పరీక్షాకేంద్రాలను సిఐతో పాటు ఎంపిడివో నరేందర్‌రెడ్డి కలిసి అన్నికేంద్రాలను పరిశీలించారు. మండలపరిధిలోని ఆయాపాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులు 897 మందికిగాను 895హాజరై ఇద్దరు హాజరుకాలేదని అన్నారు. విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లను అంశాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఎక్కడైతే వసతులకు కొదువ ఉందో అక్కడ ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభించిన బిజెపినేతలు

శ్రీనివాస్‌ను అభినందిస్తున్న బిజెపినాయకులు

షాద్‌నగర్, మార్చి 21, ప్రభాతవార్త:

పట్టణంలోని పరిగి